సండే క్లాసిఫైడ్స్ సాక్షి

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.



పొదలకూరు : కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో గజలక్ష్మి అలంకారం



బుచ్చిరెడ్డిపాళెంలోని కామాక్షితాయి ఆలయంలో విశేషాలంకరణ



పొదలకూరు : వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధైర్యలక్ష్మి అలంకారం

అంగరంగ వైభవంగా..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. పలు ఆలయాల్లో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



మనుబోలు: పోలేరమ్మ ఆలయంలో లలితాదేవి అలంకారం



మనుబోలు దసరా చావడిలో రాజరాజేశ్వరి అలంకారం



ఇందుకూరుపేట : చాముండేశ్వరి ఆలయంలో గాయత్రీదేవి అలంకారం

బస్సును ఢీకొన్న లారీ

వెంకటాచలం : ట్రావెల్ బస్సును లారీ ఢీకొన్న ఘటన మండలంలోని గొలగమూడి క్రాస్‌రోడ్డు వద్ద శనివారం జరిగింది. నెల్లూరు వైపు నుంచి గూడూరు వైపు వెళ్తున్న ట్రావెల్ బస్సును అదే మార్గంలో వచ్చిన లారీ ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ చాకచక్యంతో ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదు. పోలీసులు రెండు వాహనాలను స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీమా సాయం అందజేత



వెంకటాచలం : మండలంలోని కసుమూరు పంచాయతీ చింతలపాళేనికి చెందిన నలబాలపు మణి(36) ఈనెల 19న అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య, సర్పంచ్ శివ, పంచాయతీ కార్యదర్శి ముషీధర్, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు మందా కృష్ణ తదితరులు గ్రామానికి వెళ్లి మృతుని భార్య జయలక్ష్మికి వైఎస్సార్ బీమా పథకం ద్వారా రూ.10 వేలను శనివారం ఉదయం అందజేశారు.

పనులను గుర్తించాలి

కొడవలూరు : 2024–25 సంవత్సరానికి పెయ్యలపాళెంలో రూ.35 లక్షలకు ఉపాధి పనులు గుర్తించాలని సర్పంచ్ పెనాక అనూష సూచించారు. మండలంలోని పెయ్యలపాలెంలో ఉపాధి కూలీలతో శనివారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో 7,500 మ్యాన్‌డేస్‌కు అవకాశం ఉందన్నారు. ఏపీఓ పి.రాజశేఖర్, వైఎస్సార్‌సీపీ నేతలు సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

కామాక్షితాయి సేవలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : జొన్నవాడలోని కామాక్షితాయి అమ్మవారిని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జీజే రావు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

బుచ్చిలో నా భూమి- నా దేశం

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నా భూమి- నా దేశం కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ పెంచలశ్యామ్, ఎంపీపీ శ్రీనివాసులు మొక్కలు నాటారు. అనంతరం ర్యాలీ చేశారు. నా భూమి నాదేశం కార్యక్రమం పట్ల యువత అవగాహన కలిగి ఉండాలన్నారు.

విజయవంతం చేయాలి

పొదలకూరు : నూరుబాషా(దూదేకుల)ల ఆశయ సాధన కోసం అక్టోబర్ 29న గుంటూరులో జరిగే సింహగర్జన సభను విజయవంతం చేయాలని రాష్ట్ర నూరుబాషా సంఘ ప్రధాన కార్యదర్శి షేక్ సలీమ్ పిలుపునిచ్చారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవన్లో శనివారం సంఘ నేతలు పోస్టర్లను ఆవిష్కరించారు. సంఘ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ హుస్సేన్ సాహెబ్, జాయింట్ సెక్రటరీ మస్తాన్‌సాహెబ్, ఎంప్లాయీస్ ప్రెసిడెంట్ ఖాజావలీ, టౌన్ యూత్ ప్రెసిడెంట్ లతీఫ్, మండలాధ్యక్షుడు మహ్మద్ పాల్గొన్నారు.

బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా వినయ్

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లికి చెందిన వినయ్ నారాయణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ వినయ్‌నారాయణ ఆర్ఎస్ఎస్, బీజేపీ, బీజేవైఎం మండలాధ్యక్షుడిగా విశేష సేవలందించారన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట



తోటపల్లిగూడూరులో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కాకాణి

తోటపల్లిగూడూరు : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. తోటపల్లి గూడూరు, చింతోపు పంచాయతీల్లో మంత్రి కాకాణి శనివారం పర్యటించారు. తొలుత తోటపల్లిగూడూరులో రూ.10 లక్షల టీటీడీ నిధులతో మాతమ్మ ఆలయానికి భూమి పూజ చేశారు. రూ.17.50 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను, రూ.39.40 లక్షలతో నిర్మించిన తోటపల్లిగూడూరు చెరువు కలుజును, పలు సీసీ రోడ్లతో పాటు చెత్త నుంచి సంపద కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. నాలుగున్నరేళ్లలో టీపీగూడూరు పంచాయతీలోనే రూ.5.70 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు మంత్రి కాకాణి తెలిపారు. అనంతరం చింతోపులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంత్రి కాకాణి పరిశీలించారు. అక్కడ అందుతున్న వైద్యసేవలపై ప్రజలతో ఆరాతీశారు. ఆరోగ్య సురక్ష శిబిరాలు ప్రతి గ్రామంలో విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి, నెల్లూరు ఏఎంసీ డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యంగౌడ్, సొసైటీ అధ్యక్షుడు కావలిరెడ్డి హరిశ్చంద్రారెడ్డి, జెడ్పీటీసీ ఎంబేటి శేషమ్మ, పార్టీ నేతలు లేబూరు మల్లికార్జున్, కావలిరెడ్డి రంగారెడ్డి, గూడూరు విష్ణుమోహన్‌రెడ్డి, మన్నెం చిరంజీవులగౌడ్, తలమంచి సురేంద్రబాబు, పాకం ప్రవీణ్‌కుమార్, హరిప్రసాద్, సర్పంచ్ ఆలేఖ్య పాల్గొన్నారు.

నేడు చెముడుగుంటకు మంత్రి కాకాణి

వెంకటాచలం : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం మండలంలోని చెముడుగుంటలో పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య తెలిపారు. ఉదయం 11 గంటలకు గ్రామంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇస్తారన్నారు.

తాగునీటి సరఫరాకు నిధుల మంజూరు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని జొన్నవాడలో తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులతో పాటు వైఎస్సార్‌సీపీ నేతలు ఇటీవలి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని కలిశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గ్రామంలోని జగనన్న కాలనీలో అంతర్గత పైపు పైపులైన్ నిర్మాణం కోసం రూ.13.60 లక్షలు మంజూరు చేశారు. అలాగే జొన్నవాడకు జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.21 లక్షలు మంజూరు చేయించారు. ఈ మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలా ప్రకాష్, ఏఈ వినయ్, పంచాయతీ కార్యదర్శి నారాయణ శనివారం గ్రామంలో పర్యటించి నీటికొరత ఉన్న ప్రదేశాలను గుర్తించి పనులు ప్రారంభించారు. దీంతో ఎమ్మెల్యే ప్రసన్నకు గ్రామస్తులు, నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నేతలు ఎస్.బాలకృష్ణ, పి.మోహన్ మురళీకృష్ణ, పి.సాగర్, ఎం.శివకుమార్ పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

ఆరోగ్య సురక్షకు అపూర్వ స్పందన

కొడవలూరు : మండలంలోని గండవరంలో శనివారం జరిగిన ఆరోగ్య సురక్షకు అపూర్వ స్పందన లభించింది. స్థానిక సచివాలయ ప్రాంగణంలో జరిగిన శిబిరంలో 711 మంది వైద్య సేవలందుకున్నారు. వైద్య నిపుణులు సందీప్, ప్రదీప్, శశికళ, పీహెచ్‌సీ వైద్యులు ఎం.రామకృష్ణ, జి.బాలచంద్రబాబు, లత, కావ్య వైద్య సేవలందించారు. ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సభ్యుడు పెనాక శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు ఆర్.రాజేష్‌రెడ్డి, ముజీర్, ఎం.నరసారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

వెంకటాచలం : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య అన్నారు. మండలంలోని కసుమూరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటశేషయ్య మాట్లాడుతూ ఈ శిబిరాలకు ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎంపీడీఓ వెంకటరమేష్, సర్పంచ్ శివ, ఫార్మాసిస్ట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మొగళ్లూరులో..

పొదలకూరు : మండలంలోని మొగళ్లూరు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌ను శనివారం నిర్వహించారు. పొదలకూరు కో-లొకేటెడ్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌రిషిత పర్యవేక్షణలో శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఇంటింటి సర్వేలో అందజేసిన టోకెన్ల ద్వారా వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

పేదలకు వరం

మనుబోలు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని వైఎస్సార్‌సీపీ నేత మన్నెమాల సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గురివిందపూడి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం శనివారం జరిగింది. వైద్యులు సుబ్బరాజు, గేయ పూజిత, చందన, జ్ఞాన ప్రసూన, వేమయ్య, లక్ష్మీనారాయణ 233 మంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఎంపీడీఓ ప్రసాద్, ఏఓ రవికుమార్‌రెడ్డి, కార్యదర్శి అనిత, పార్టీ నేతలు శ్రీహరిరెడ్డి, ఓసూరయ్య పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వైద్యం

ఇందుకూరుపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే వైద్య సేవలను అందిస్తోందని ఇందుకూరుపేట కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. మండలంలోని కొత్తూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం జరిగింది. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించారు. ఎంపీడీఓ కె.నాగేంద్రబాబు, పార్టీ నేత శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

నిరుపేదలకు మేలు

కోవూరు : 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిరుపేదలకు ఎంతో మేలు అని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుడు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. పోతిరెడ్డిపాళెం గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ టి.పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, సర్పంచ్ శ్రీవాణి, ఎంపీడీఓ శ్రీహరి పాల్గొన్నారు.